RNI No - APTEL/2022/81596

# జనోదయ

కరీంనగర్ ఆదివారం 22.03.2026 సంపుటి : 03 సంచిక : 106 పేజీలు : 08 వెల : రూ.5

Karimnagar Sunday 22.03.2026 Volume: 03 Issue 106 Pages 08 Cost 5/

తెలుగు దినపత్రిక

## నేడు సిద్దిపేటకు సీఎం రాక

నర్మెట్ట బహిరంగ సభలో రైతు భరోసా నిధులు విడుదల



6లో..

# 'చే'జారేలా..రంకెలు

## చేటుతెస్తున్న అతి విమర్శలు..నేనే మళ్ళీ సీఎం అంటూ అనవసర జోష్యాలు



### వలసవాదులకే పట్టం

### జెండా మోసినోళ్ళకి మొండి చేయి

- రగిలిపోతున్న నిఖార్సయిన కాంగ్రెస్ వాదులు
- కాంగ్రెస్‌లో పరిస్థితికి అద్దంపడుతోన్న జీవన్ రెడ్డి ఎపిసోడ్
- రేవంత్ రెడ్డిలో పెరిగినది విశ్వాసమా? అతి విశ్వాసమా?

ఇప్పుడు జగిత్యాల జీవన్ రెడ్డి ఎపిసోడే కాంగ్రెస్ పార్టీకి పెద్ద ఎదురుదెబ్బగా మారబోతోంది. జగిత్యాలలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు జీవన్ రెడ్డి ఎదుర్కొన్న పరిస్థితే చాలా నియోజకవర్గాల్లో ఉంది.మొదట నుంచి కాంగ్రెస్‌నే నమ్ముకున్న కార్యకర్తలు,నాయకులకు మొండిచేయి చూపిస్తూ వలసవాదులని అందలం ఎక్కిస్తుండటం పార్టీ కార్యకర్తలు, నేతలు జీర్ణించుకోలేపోతున్నారు.ఈ వ్యవస్థ ఇట్లా ఉంటే క్షేత్రస్థాయిలో పార్టీలో ఉన్న పరిస్థితులను గమనించకుండా వచ్చేది మేమే.. సీఎంని నేనే అని ప్రసంగాలు,సవాళ్లు చేస్తే ఉపయోగం ఏమీ ఉండదు.ప్రతిపక్ష పార్టీ బీఆర్ఎస్ సంగతి పక్కనపెడితే..స్వంత పార్టీ కాంగ్రెస్‌లోనే సీఎం రేవంత్ రెడ్డి విధానాలు,వలసవాదులకే పట్టం కట్టే వైఖరిని వ్యతిరేకిస్తున్నారు. అంతెందుకు స్వంత క్యాబినెట్‌లో సీఎం వైఖరిపై లోలోపల రగిలిపోతున్న మాట వాస్తవం కాదా? మరి ఇన్ని లుకలుకలు ఉంచుకుని వాటిని సరిచేసుకోవాల్సిందిపోయి ఇంకా ఎవరేమనుకున్నా నాకు అనవసరం..తొక్కుకుంటూ పోతా..నేనే సీఎం అంటే స్వంత పార్టీ నేతలే ఎసరుపెట్టే ప్రమాదం ఉంది.






7లో..

# జీవన్ రెడ్డి కారెక్కుడు ఖాయమే?

**మంత్రులతో చర్చలు విఫలం**

**అవమానాలను భరించుకుంటూ పార్టీలో ఉండలేని తేల్చిన జీవన్‌రెడ్డి**

**ముగిసిన మంత్రులు శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్‌ల భేటీ**

**జగిత్యాల, మార్చి 21:**

కాంగ్రెస్ నేత జీవన్ రెడ్డితో మంత్రులు శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్‌ల భేటీ ముగిసింది.వీరి మధ్య జరిగిన బుజ్జగింపు చర్చలు విఫలమయినట్లుగా తెలుస్తోంది.అవమానాలు భరిస్తూ పార్టీలో కొనసాగిస్తూ పార్టీలో కొనసాగలేనని మంత్రులకు జీవన్‌రెడ్డి తేల్చిచెప్పినట్లుగా సమాచారం.దీంతో త్వరలోనే జీవన్ రెడ్డి పార్టీ మార్పు ఖాయంగా కన్పిస్తోంది. ఆయన బీజేపీలోకి వెళతారని కొందరు..కాదు బీఆర్ఎస్‌లోకి పోతారని మరికొందరు ప్రచారం చేస్తున్నారు.అయితే బీజేపీ కన్నా జీవన్‌రెడ్డి ఛాయిస్ బీఆర్ఎస్ వైపే ఉండే అవకాశం అధికంగా ఉంది. పార్టీ పెద్దల తీరుపై గత కొంతకాలంగా తీవ్ర అసంతృప్తితో ఉన్న జీవన్ రెడ్డి.. కాంగ్రెస్‌కు గుడ్ బై చెప్పి.. బీఆర్ఎస్ పార్టీలో చేరుతారనే ప్రచారం జరుగుతోంది. ఈనేపథ్యంలో జీవన్ రెడ్డిని కలిసిన మంత్రులు.. ఆయనను బుజ్జగించే ప్రయత్నం చేశారు. చాలా సమయం జీవన్ రెడ్డితో చర్చలు జరిపిన మంత్రులు.. పార్టీలో ఆయనకు సముచిత ప్రాధాన్యం దక్కేలా అధిష్ఠానం చూసుకుంటుందని హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది. అయితే, వీరి బుజ్జగిం పులు సఫలీకృతం అయినట్లుగా కనిపించడం లేదు.జీవన్ రెడ్డితో భేటీ అనంతరం మంత్రి శ్రీధర్ బాబు మీడియాతో మాట్లాడారు. పార్టీ మారే విషయంలో ఎలాంటి నిర్ణయం తీసుకోవద్దని జీవన్ రెడ్డిని కోరామని మంత్రి తెలిపారు. జీవన్ రెడ్డికి పార్టీ అండగా నిలబడే ఆలోచన చేస్తుందన్నారు. ఆయనతో చర్చించిన అంశాలను పార్టీ, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామన్నారు. జగిత్యాల ప్రాంతానికి జీవన్ రెడ్డి పెద్దదిక్కు అని.. అభివృద్ధి కోసమే 10 మంది ఎమ్మెల్యేలను తీసుకున్నామని మంత్రి శ్రీధర్ బాబు చెప్పారు. జీవన్ రెడ్డి గురించి తెలంగాణ రాష్ట్రంలో తెలియని వారు ఎవరూ ఉండరన్నారు. ప్రతిపక్షంలో ఉన్నా ప్రజల గొంతుకగా ఉన్న నాయకుడు జీవన్ రెడ్డి అని అన్నారు. జీవన్ రెడ్డి బాధపడితే తాము బాధపడినట్లేనని అన్నారు. కాంగ్రెస్ నాయకులు మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షులు మహేష్ గౌడ్, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలు జీవన్ రెడ్డితో గతంలో మాట్లాడారని మంత్రి తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎదుర్కొంటున్న సమస్యలను జీవన్ రెడ్డి తమ దృష్టికి తీసుకువచ్చారన్నారు. ఈ వివరాలను




పార్టీ అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్తామని మంత్రి చెప్పారు.తన పట్ల పార్టీ పెద్దలు అనుసరిస్తున్న వైఖరిపై మంత్రుల వద్ద జీవన్ రెడ్డి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. ఇన్ని అవమానాలు ఎదుర్కొంటూ పార్టీలో ఇంకా ఎందుకు కొనసాగాలని మంత్రులను ప్రశ్నించారు జీవన్ రెడ్డి. పార్టీలో గౌరవం లేనప్పుడు ఎందుకు ఉండాలని నిలదీశారు. దీంతో మీ సమస్యకు పరిష్కారం ఏంటని జీవన్ రెడ్డిని ప్రశ్నించారు మంత్రులు. స్పందించిన జీవన్ రెడ్డి.. పార్టీ ఫిరాయించిన 10 మంది ఎమ్మెల్యేలను పక్కన పెట్టడమే తన సమస్యకు పరిష్కారమని మంత్రులకు తేల్చి చెప్పారు.

# అది గరికపాటి మనస్సులోని విషం

**బడి పిల్లల తిండి వ్యాఖ్యలపై ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఫైర్**





**హైదరాబాద్:**

ప్రముఖ ప్రవచనకర్త గరికపాటి నరసింహారావు ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకంపై చేసిన వివాదాస్పద వ్యాఖ్యలు ప్రస్తుతం పెను దుమారాన్ని రేపిన సంగతి తెలిసిందే. ఒక ప్రసంగం సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఉచితంగా భోజనం పెట్టడం, పుస్తకాలు, బట్టలు ఇవ్వడాన్ని తీవ్రంగా తప్పుబట్టడమే కాకుండా, పాఠశాలకు వచ్చే పిల్లలను శోభనపు పెళ్ళికొడుకులతో పోల్చడం తీవ్ర విమర్శలకు దారితీసింది.నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేస్తుండగా.. తాజాగా ఈ వ్యవహారంపై బీఆర్ఎస్ నేత ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ ఎక్స్ వేదికగా అత్యంత ఘాటుగా స్పందించారు.'గరికపాటి తన మనసులో ఉన్న కుసంస్కారాన్ని బయటపెట్టారని, ఈ సమాజంలోని ఆధిపత్య వర్గాలకు, మేధావులకు తరతరాలుగా పేదవారి చదువు, వారు తినే తిండిపై ఇలాంటి చులకన భావమే ఉంటుందని ఆయన మండిపడ్డారు. గరికపాటి లాంటి వారు గడ్డి మాటలు మాట్లాడుతుంటే, ఆయన ప్రవచనాలకు చప్పట్లు కొడుతున్న మూర్ఖులను చూస్తుంటే జాలి వేస్తోందని ఆర్.ఎస్ ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ప్రస్తుతం ఉన్న రాజకీయ వివక్షను కూడా ప్రవీణ్ కుమార్ ఎత్తిచూపారు. మొన్న దళిత ఎమ్మెల్యే మందుల సామేలు ఇంటిపై దాడి చేసిన బండి సంజయ్ మరియు బీజేపీ గ్యాంగ్, ఇప్పుడు బ్రాహ్మణ వర్గానికి చెందిన గరికపాటి ఇంటికి వెళ్తారా? అని ఆయన ప్రశ్నించారు. పోలీసులు కూడా గరికపాటిపై కేసులు పెట్టరని, జాతీయ బాలల హక్కుల సంఘం లేదా మానవ హక్కుల సంఘం ఆయనను కనీసం పిలిచి అడగవని విమర్శించారు. పేద పిల్లలు పోషకాహారం అందక అస్థిపంజరాలుగా మారి, బీజేపీ మరియు కాంగ్రెస్ పార్టీల జెండాలు మోసే రోబోలుగా మిగిలిపోవాలని వారు కోరుకుంటున్నారని దుయ్యబట్టారు. గరికపాటి లాంటి వ్యక్తులపై కేసులు పెట్టి చంచల్‌గూడ 'అండా' సెల్‌లో వేసినప్పుడే తెలుగు రాష్ట్రాల్లో నిజమైన విజ్ఞానం వికసిస్తుందని ఆయన స్పష్టం చేశారు. పేదరికం, వివక్ష ఈ దేశంలో నేటికీ పోకపోవడానికి గరికపాటి లాంటి వారి ఆలోచనలే కారణమని, అందుకే రోహిత్ వేముల లాంటి వారు బలవుతున్నారని' ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ తన పోస్ట్‌లో పేర్కొన్నాడు.

# కరీంనగర్ టూటౌన్ ఎస్ఐ ఆత్మహత్య

**భార్య మృతిని తట్టుకోలేకే**

**ఐదు రోజుల వ్యవధిలోనే భార్యాభర్తల బలవన్మరణం**

6లో..



భార్య మరణాన్ని తట్టుకోలేక కరీంనగర్ టూ టౌన్ ఎస్ఐ చంద్రశేఖర్ ఆత్మహత్య చేసుకున్నారు.

## జీవనరెడ్డి రాజీనామాకు ముహూర్తం ఫిక్స్

**కాంగ్రెస్ పార్టీకి మాజీ మంత్రి జీవన రెడ్డి రాజీనామా ముహూర్తం దాదాపుగా ఖరారైనట్లు తెలుస్తోంది. ఈనెల 25వ తేదీన అనుచరులతో కలిసి జీవనరెడ్డి రాజీనామా చేయనున్నట్లు సమాచారం.**

6

# విద్యుత్ బస్సుల విధానంలో మార్పులు తీసుకురావాలి

**ఎస్ డబ్ల్యూ ఎఫ్ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ**

**జనోదయ,మంథని:**

స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (ఎస్ డబ్ల్యూఎఫ్) మంథని డిపో కమిటీ ఆధ్వర్యంలో "విద్యుత్ బస్సులను ఆర్టీసీలకే ఇవ్వాలి, ఆర్టీసీలకు డబ్బులు చెల్లించాలి"అనే డిమాండ్‌తో సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంథని డివిజన్‌కు చెందిన వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం, విద్యార్థి సంఘాలు, మేధావులు మరియు వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొని ఫ్లెక్సీపై సంతకాలు చేసి తమ సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ మాట్లాడుతూ విద్యుత్ బస్సులను ప్రైవేట్ కంపెనీలకు కాకుండా ఆర్టీసీలే కొనుగోలు చేసే విధంగా మోటార్ వెహికల్ చట్టంలో మార్పులు చేయాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్ సంస్థలకు ఇస్తున్న సబ్సిడీలను ఆర్టీసీలకు ఇవ్వాలని సూచించారు. విద్యుత్ బస్సులను ప్రైవేట్ కంపెనీలకు అప్పగించడం వల్ల ఆర్టీసీలో పనిచేస్తున్న డ్రైవర్లు, మెకానిక్‌లు ఉద్యోగాలు కోల్పోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే అధిక అద్దె కారణంగా భవిష్యత్తులో ప్రజలపై భారం పడే అవకాశం ఉందన్నారు. డీజిల్ బస్సులను రిట్రోఫిట్ ద్వారా ఎలక్ట్రిక్ బస్సులుగా మార్చి, వాటిని ఆర్టీసీ సిబ్బందే నిర్వహించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆర్ల సందీప్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గొర్రెంకల సురేష్, కేవీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మంథని లింగయ్య,వ్యవసాయ కార్మిక సంఘం నాయకుడు బావు రవి, ఎస్డబ్ల్యుఎఫ్ నాయకులు ఆంజనేయులు, రవి, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.




# ములుగులో రంజాన్ వేడుకలు



**జనోదయ: ములుగు**

రంజాన్ పండుగ సందర్భంగా ములుగు జిల్లా కేంద్రంలోని ఈద్గా వద్ద ముస్లిం మైనారిటీల సోదరులతో రంజాన్ పండుగ వేడుకల్లో ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ , కిసాన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గొల్లపల్లి రాజేందర్ గౌడ్ ,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చింతనిప్పుల బిక్షపతి ,మున్సిపాలిటీ కౌన్సిలర్లు,సీనియర్ నాయకులు,యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శాంతి, పరస్పర గౌరవానికి ప్రతీక రంజాన్

**డీసీపీ బి.రామ్ రెడ్డి**

**జనోదయ, మంథని:**

రామగుండం పోలీస్ కమీషనరేట్ గోదావరిఖని 1 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని 5 ఇంక్లైన్ వద్ద ఉన్న ఈద్గను సందర్శించి బందోబస్త్ ఏర్పాట్లు పరిశీలించి అధికారులకు పలు సూచనలు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలు చేసిన ముస్లిం సోదరులకు డీసీపీ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా డిసీపీ మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం శాంతి, సహనం, దయ, పరస్పర గౌరవానికి ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. సమాజంలో ప్రశాంతమైన శాంతియుత వాతావరణం నెలకొల్పడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఉపవాస దీక్షల ద్వారా సేవా భావంతో ముందుకు సాగాలని సూచించారు. రంజాన్ పర్వదినాన్ని శాంతియుతంగా జరుపుకునేలా పోలీస్ శాఖ అన్ని విధాలుగా బందోబస్తు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ప్రజలు ఎలాంటి అపోహలకు లోనుకాకుండా,పరస్పరం సహకరించి పండుగను ఆనందంగా జరుపుకోవాలని డీసీపీ విజ్ఞప్తి చేశారు. డిసిపి వెంట గోదావరిఖని ఏసిపి ఎం రమేష్, గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేశ్వర్ ఉన్నారు.



# మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు చీరల పంపిణీ

**బోయిన్‌పేట్ 6వ వార్డ్ కౌన్సిలర్ పోతరవేని శ్రీలత క్రాంతి**



**జనోదయ, మంథని:**

పెద్దపల్లి జిల్లా మంథని మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డ్ కౌన్సిలర్‌గా ఇటీవల భారీ మెజార్టీతో గెలుపొందిన పోతరవేని శ్రీలత క్రాంతి ఉగాది పండగను పురస్కరించుకొని మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు శనివారం చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో పారిశుద్ధ్య కార్మికులు చేస్తున్న సేవలు అమూల్య మని కొనియాడారు. వారికి ఎల్లప్పుడూ తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. ఉగాది సందర్భంగా సేవా కార్యక్రమంలో భాగంగా బోయిన్‌పేట్ అభివృద్ధికి కృషి చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులను గౌరవిస్తూ చీరలు, దుస్తులు అందజేయడం జరిగిందని పేర్కొన్నారు.

# ఫర్టిలైజర్స్,ఫెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ షాప్ ప్రారంభం

**జనోదయ : ములుగు :**

శనివారం వెంకటాపూర్ మండలం బూర్గుపేట గ్రామంలో పైడిమల్ల రాకేష్ గౌడ్ భరత్ ఫర్టిలైజర్స్ ఫెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ షాప్ నూతనంగా ఏర్పాటు చేయగా రాష్ట్ర మంత్రి సీతక్క తనయుడు యూత్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా సూర్య పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. వారు నూతనంగా మొదలు పెడుతున్న వ్యాపారంలో ఉన్నతంగా ఎదగాలని రైతులకు నాణ్యతమైన ఎరువులు అందించి రైతులకు సహకరించాలని వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్,ములుగు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చింతనిప్పుల బిక్షపతి ,వెంకటాపూర్ మండల పార్టీ అధ్యక్షుడు చెన్నోజు సూర్యనారాయణ ,యూత్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ అధ్యక్షుడు మారం సుమన్ రెడ్డి ,సీనియర్ నాయకులు, మున్సిపాలిటీ కౌన్సిలర్లు,యూత్ నాయకులు ప్రజా ప్రతినిధులు చైర్మన్లు డైరెక్టర్లు కార్యకర్తలు పాల్గొన్నారు.



మెరుగైన పాత్రికేయం కోసం..జర్నలిస్టుల హక్కుల సాధనకు
బలమైన గొంతుకగా ఉన్న సీనియర్ జర్నలిస్ట్
మానసాని కృష్ణా రెడ్డి జాతీయ అధ్యక్షులుగా ఉన్న
జర్నలిస్టుల సంక్షేమ సంఘం (జెఎస్ఎస్)లో నేడే సభ్యులుగా చేరండి..చేర్పించండి
వాట్సాప్ చేయండి:8074124190




మానసాని కృష్ణా రెడ్డి , జెఎస్ఎస్ జాతీయ అధ్యక్షులు ,9618616110

జన్మదినోత్సవాలు, పదవీ విరమణ శుభాకాంక్షల
ప్రకటనల కోసం సంప్రదించండి
8074124190



# బడ్జెట్‌లో జర్నలిస్టులపై నిర్లక్ష్యం

**ప్రభుత్వ వైఖరిని ఎండగడతాం**
**జర్నలిస్టుల సంక్షేమ సంఘం రాష్ట్ర సీనియర్ నాయకులు సోరుపాక రాజు**

**జనోదయ, హనుమకొండ, మార్చి 21:**
రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి ఉపముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క అసెంబ్లీలో ప్రవేశపెట్టిన 2026 -27 వార్షిక బడ్జెట్‌లో జర్నలిస్టులకు సంబంధించి ఎలాంటి ప్రస్తావనే లేదని, అసలు జర్నలిస్టుల సంక్షేమానికి నిధుల కేటాయింపు చేయలేదని జర్నలిస్టుల సంక్షేమ సంఘం రాష్ట్ర సీనియర్ నాయకులు సోరుపాక రాజు పేర్కొన్నారు. రాష్ట్ర సమాచార శాఖను ప్రభుత్వం మరిచి పోయిందన్నారు. మీడియా అకాడమీ గురించి బడ్జెట్లో ఏమి చెప్పలేదని బడ్జెట్‌లో నిధులను కేటాయించకుండా జర్నలిస్టులకు సంక్షేమ కార్యక్రమాలను ఎలా అమలు చేస్తారని ప్రశ్నించారు. ఇండ్ల స్థలాల గురించి కూడా ఏమీ ప్రస్తావించలేదని ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత జర్నలిస్టులకు ఎలాంటి ప్రయోజనం చేకూరలేదన్నారు. కనీసం అక్రిడిటేషన్ కూడా ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రెండు యేండ్లుగా గడువును పొడిగించుకుంటూ పోతున్న ప్రభుత్వం జర్నలిస్టు తీవ్రమైన అన్యాయం చేస్తుందన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా డిజిటల్ హెల్త్ కార్డులు ఇవ్వాలని జర్నలిస్టుల సంఘాలు కోరినా సర్కార్ స్పందించ లేదన్నారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమాజం దృష్టికి తీసుకుపోతున్న మీడియా పట్ల పూర్తి నిర్లక్ష్యం కనిపిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. అక్రిడిటేషన్స్, ఇండ్ల స్థలాలు, హెల్త్ కార్డులు మహిళా జర్నలిస్టుల



సమస్యలపై బడ్జెట్‌లో రేఖామాత్రంగా కూడా ప్రస్థావించిక పోవడం అన్యాయమన్నారు. రాష్ట్ర బడ్జెట్లో కనీసం జర్నలిస్టుల సంక్షేమంపై ప్రస్తావించని ప్రభుత్వం జర్నలిస్టులకు ఇంటి స్థలాల విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాన్చివేత ధోరణికి పాల్పడుతున్నాడని విమర్శించారు. రాష్ట్ర బడ్జెట్లో జర్నలిస్టుల సంక్షేమానికి కనీసం నిధులు కేటాయించకపోవడంపై ఇప్పటికైనా రాష్ట్రంలోని అన్ని జర్నలిస్టుల సంఘాలు ఆలోచించాలని రాష్ట్ర ప్రభుత్వంపై ఆందోళన చేసేందుకు ఐక్యమవ్వాలని జర్నలిస్టుల సంఘాల నాయకులను కోరారు.

# అభివృద్ధిలో నష్టపోయే ప్రజలకు అండగా ప్రభుత్వం

**ఎమ్మెల్యే**
**నాయిని రాజేందర్ రెడ్డి**

**జనోదయ, హనుమకొండ, మార్చి 21:**
అభివృద్ధికి ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని, అభివృద్ధి కార్యక్రమాల వల్ల నష్టపోయే ప్రతి కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలుస్తుంది అని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం హనుమకొండలోని కుడా కార్యాలయంలో భద్రఖాళీ ఆలయ అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా మాడ వీధుల నిర్మాణం కారణంగా ఇళ్లను కోల్పోతున్న భూ నిర్వాసితులకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పట్టాలను పంపిణీ చేసే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కుడా చైర్మన్ ఇనగల వెంకట్రాం రెడ్డి, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్‌లతో కలిసి ఎమ్మెల్యే డ్రా పద్ధతిలో లబ్ధిదారులను ఎంపిక చేసి పట్టాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... భద్రఖాళీ ఆలయ అభివృద్ధి అనేది చాలా ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న ముఖ్యమైన అంశమని, ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వెంటనే నిధులు కేటాయించి ఆలయ అభివృద్ధి పనులను ప్రారంభించామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా మాడ వీధుల నిర్మాణం చేపట్టడంతో కొన్ని కుటుంబాలు తమ ఇళ్లను కోల్పోతున్న నేపథ్యంలో వారికి న్యాయం చేయడం ప్రభుత్వ బాధ్యతగా భావిస్తున్నామని చెప్పారు. సుమారు 17 కుటుంబాలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ స్థలాలను అప్పగించడం అభినందనీయమని ఎమ్మెల్యే కొనియాడారు.



**డబల్ బెడ్ రూమ్ ఇల్లు, ఔట్సోర్సింగ్ ఉద్యోగం...**
ఇళ్లను కోల్పోతున్న ప్రతి కుటుంబానికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను కేటాయించడం మాత్రమే కాకుండా ఔట్ సోర్సింగ్ ద్వారా ఉపాధి అవకాశాలను కూడా కల్పింపించడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. ఎటువంటి రాజకీయ దురుద్దేశాలు లేకుండా ప్రజలకు న్యా యం చేయడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రజల ప్రయోజనాల దృష్ట్యా అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతంగా కొనసాగిస్తూ, ప్రతి కుటుంబానికి న్యాయం జరిగేలా చూస్తామన్నారు.

# రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే

**వరంగల్ జిల్లా ప్రతినిధి : జనోదయ :**
పవిత్ర రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహమ్మద్ రియాజ్, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్, హన్మకొండ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహమ్మద్ అజీజ్ ఖాన్ ల నివాసాలకు వెళ్లి వారి ఆతిథ్యాన్ని స్వీకరించిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు. ఈ సందర్భంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, పరకాల నియోజకవర్గ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డిలతో కలిసి వారి కుటుంబ సభ్యులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ.. రంజాన్ పండుగ సోదర భావం, సహనం, దానం వంటి విలువలను ప్రతిబింబించే పవిత్రమైన పండుగ అని అన్నారు. సమాజంలో ఐక్యత, సామరస్యాన్ని పెంపొందించేందుకు



ఇలాంటి పండుగలు ఎంతో తోడ్పడతాయని పేర్కొన్నారు. ముస్లిం సోదర సోదరీ మణులందరికీ శాంతి, సౌభ్రాతృత్వం కలగాలని ఆకాంక్షించారు.




# అడవులను సంరక్షించుకుందాం

**కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్**
**ఘనంగా ప్రపంచ అటవీ దినోత్సవం**

**జనోదయ, హనుమకొండ, మార్చి 21:**
అడవులను సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, దాని కోసం అడవులకు వెళ్లాల్సిన అవసరం లేదని, ఇళ్ల పరిసరాల్లో మొక్కలు నాటి సంరక్షించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ భాజ్ పాయ్ సూచించారు. తెలంగాణ ప్రభు త్వం అటవీ శాఖ, హనుమకొండ జిల్లా, ఓరుగల్లు వైల్డ్ లైఫ్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం ప్రపంచ అటవీ దినోత్సవాన్ని కాకతీయ జూలాజికల్ పార్క్‌లో ఘనంగా నిర్వ హించారు. కార్యక్రమంలో భాగంగా జిల్లా అటవీ శాఖాధికారి బి. లావణ్య, ఫారెస్ట్ కాంప్లెక్స్, సుబేదారి నుంచి కాకతీయ జూలాజికల్ పార్క్ వరకు నిర్వహించిన మోటార్ సైకిల్ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ పర్యావరణ పరిరక్షణపై ప్రాధాన్య తను వివరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మట్టి పాత్రల్లో నీరు, ఆహారం ఉంచడం ద్వారా పక్షులు, జీవజాలా నికి సహాయపడుతూ పర్యావరణ సమతుల్యతను కాపాడవచ్చని తెలిపారు. అనంతరం నిర్వహించిన వివిధ పోటీలలో విజేతలైన విద్యార్థులకు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో అటవీ అధికారులు పాల్గొన్నారు.

# బడ్జెట్‌లో నిరుద్యోగ భృతి ఊసే లేదు

**జిల్లా అధ్యక్షుడు ఆర్ల సందీప్**



**జనోదయ, మంథని:**
మంథని మండల కేంద్రం డిపో చౌరస్తాలో ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో శనివారం రాష్ట్ర బడ్జెట్ ప్రతులను దగ్నం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆర్ల సందీప్, గొర్రెంకల సురేష్ మాట్లాడుతూ రాష్ట్ర బడ్జెట్ కేవలం అంకెల గారడిగా ఉందని అన్నారు. విద్యారంగానికి కేవలం -26.674 కోట్లు కేటాయించారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలవేళ నిరుద్యోగ యువతకు ఇచ్చిన యూత్ డిక్లరేషన్ హామీలను బడ్జెట్‌లో పూర్తిగా పక్కన పెట్టేసారని విమర్శించారు. జాబ్ క్యాలండర్, యూత్ కమిషన్ ఏర్పాటు చేస్తారని భావించిన యువతను ప్రభుత్వం దగా చేసిందన్నారు. స్వయం ఉపాధి కోసం రాజీవ్ యువ వికాసం పథకానికి - 6000 కోట్లు కేటాయించినట్లు ప్రకటించిన 16 లక్షల మంది దరఖాస్తు చేసుకుంటే కేవలం 5 లక్షల మందికే ఇస్తామని చెప్పడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్,కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మంథని లింగయ్య పాల్గొన్నారు.

# ఇల్లు విప్పి కుప్ప పెట్టిన అల్లుడు

**అదనపు కట్నం కావాలని ఇల్లు, భూమిపై ఆశ పడ్డ అల్లుడు వృద్ధుడిపై చిత్రహింసలు.. కూతురు ఆత్మహత్యాయత్నం ఎంజీఎం ఆసుపత్రిలో చికిత్స**

**జనోదయ, హనుమకొండ, మార్చి 21:** ఇల్లు విప్పి కుప్ప పెట్టారు అంటే కొత్త ఇల్లు నిర్మాణం అనుకునేరు. ఇక్కడ జరిగిన సంఘటన మాత్రం అందరినీ షాక్‌కి గురిచేసింది. గ్రామస్తులు తెలిపిన ప్రకారం హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం కేశవాపూర్ గ్రామానికి చెందిన ఈర పోచయ్యకు కుమారుడు కుమార్తె ఉన్నారు. సుమారు 30 సంవత్సరాల క్రితం ఆయన తన కుమార్తె సునీతను నడికూడ గ్రామానికి చెందిన దుప్పటి ప్రభాకర్‌కు వివాహం చేశారు. వివాహ సమయంలో కట్నం కింద 10 గుంటల భూమిని ఇచ్చారు. అల్లుడు ప్రభాకర్ అదే గ్రామంలో కిరాయింపు ఉంటూ ఆటో నడుపుతూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. కూతురు సునీత ఇబ్బందులను గమనించిన పోచయ్య మార్కెట్ ధర కంటే తక్కువకే మరో రెండు గుంటల భూమిని అల్లుడు కూతుర్లకు ఇచ్చారు. ఆ భూమిలో వారు ఇల్లు నిర్మించుకుంటున్నారు. పోచయ్య కుమారుడు ఈర ప్రభాకర్ హనుమకొండలోని ఓ ప్రభుత్వ ఆసుపత్రిలో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగిగా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. అయితే ఇప్పటికే కట్నంగా భూమి పొందిన అల్లుడు ప్రభాకర్ మరింత ఆస్తి కోసం వేధింపులకు పాల్పడ్డాడని ఆరోపణలు ఉన్నాయి. 65 ఏళ్ల దాటిన వృద్ధుడు పోచయ్యని చిత్రహింసలు పెట్టడమే కాకుండా ఆయన నిర్మించుకున్న ఇంటిని ధ్వంసం చేసి పై రేగులు విప్పి కుప్ప పెట్టినట్లు కుటుంబ సభ్యులు వాపోతున్నారు. ఈ విషయంలో అల్లుడు ప్రభాకర్‌కు,కూతురు సునీతకు మధ్య ఘర్షణ చోటుచే సుకుంది. భర్త ప్రవర్తన, తండ్రి పరిస్థితిని చూసి మానసికంగా కలత చెందిన



సునీత ఆత్మహ త్యాయత్నానికి పాల్పడింది. ఆమెను వెంటనే ఆసుపత్రికి తరలించగా ప్రస్తుతం ఎంజీఎం ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. అల్లుడి వేధింపులపై పోచయ్య కుమారుడు ప్రభాకర్ కోడలు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు అని అన్నారు. అల్లుడికి ఇచ్చిన కట్నం పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# రైతులు పండించిన ప్రతి పంటను ప్రభుత్వమే కొనుగోలు చేయాలి



**-పంటల మద్దతు ధరలకు చట్టబద్ధత కల్పించాలి**
**-మార్చి 31 వరంగల్‌లో రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి**

**వరంగల్ జిల్లా ప్రతినిధి (జనోదయ)**

తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్ శనివారం వరంగల్ నగరంలో అబ్బని కుంట తెలంగాణ రైతు సంఘ భవనంలో సంఘ కమిటీ సమావేశం ఉపాధ్యక్షులు ఉరటి అంశాలరెడ్డి అధ్యక్షత న జరిగినది. ఈ సమావేశం సందర్భంగా మార్చి 31న తెలంగాణ రైతు సంక్షేమ సమితి, తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో వరంగల్ మహానగరం అబ్బని కుంట రైతు సంఘ భవనంలో జరిగే రాష్ట్ర సదస్సు ప్రచార కరపత్రాన్ని ఆవిష్కరించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్ మాట్లాడుతూ.. రైతంగం అప్పులలో ఉండకుండా చూడాలంటే ప్రభుత్వ రంగ సంస్థలు ద్వారా రైతులు పండించిన పంటను కొనుగోలు చేస్తూ.. 100 రూపాయల పెట్టుబడి అయితే మరో 50 రూపాయలు కలిపి మొత్తంగా రూపాయలు 150 రూపాయలకు ప్రభుత్వమే రైతాంగానికి అందించాలని వ్యవసాయ శాస్త్రవేత్త సామినాథన్ కమిటీ నివేదికలో పేర్కొనడం జరిగింది. కానీ ఈ నివేదికను ఈరోజు వరకు కూడా అమలు చేయకుండా ప్రభుత్వాలు ఓట్ల సమయంలో మాత్రమే సామినాథం సిఫారసులను అమలు చేస్తామని చెప్తూ వస్తున్నారు. ఈరోజు వరకు అమలు చేయడం లేదు అమెరికాలో వ్యవసాయ రంగానికి అక్కడ ప్రభుత్వం 50% సబ్సిడీ ఇస్తుంది మన దేశంలో వ్యవసాయ రంగానికి 3% శాతం మాత్రమే ఇస్తుంది. దేశీయ వ్యవసాయ రంగం ఈ పోటీని ఎలా తట్టుకోగలదు ఇలాంటి విధానాల వలన భారతదేశంలో రైతాంగానికి పంటలకు సరిపడేంత యూరియాను అందించలేక పోయింది. అలాగే రైతులకు సరైన సమయంలో పంటలకు యూరియాను ప్రభుత్వాలు అందించక పోవడం వలన పంటలు దిగుబడి తగ్గింది. మనం వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయాలంటే ఐక్య సంఘటనతోనే ప్రభుత్వాలపై పోరాటం చేయవలసిన అవసరం ఉందని ఈ సందర్భంగా శ్రీనివాస్ అన్నారు. సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓదెల రాజయ్య మాట్లాడుతూ.. రైతుల సమస్యలపై రైతు సంఘాలు ఐక్యంగా ముందుకు పోవడానికి రాష్ట్ర సదస్సును ఈనెల 31న వరంగల్ నగరం అబ్బని కుంట రైతు సంఘ భవనంలో రాష్ట్రవ్యాప్తంగా పార్టీలకు అతీతంగా ఉన్నటువంటి రైతు సంఘాలతో సదస్సును నిర్మించడం జరుగుతుంది. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా హైకోర్టు విశ్రాంతి న్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార్, ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ మరికొంతమంది మేధావులు పాల్గొంటున్నారు. రాష్ట్ర నలుమూలల నుంచి రైతులు, కూలీలు వ్యవసాయ రంగంపై ఆధారపడిన సంస్థలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని రాష్ట్ర రైతులు, రైతు కూలీలను శ్రేయోభిలాషులను కోరడం జరుగుతుంది. ఈ జిల్లా కమిటీ సమావేశంలో పాల్గొన్న కమిటీ సభ్యులు మోకిడ పీరయ్య, జంగ జనార్ధన్ రెడ్డి, లాడే మోహన్ రావు, రేముడాల దామోదర్ రెడ్డి, గుండెకారి రాజేశ్వరరావు, బొల్లు ఎల్లయ్య, నల్ల విజయేందర్, సముద్రాల రాజమౌళి, సోమిడి సాంబయ్య, రాజేందర్, సముద్రాల బిక్షపతి, రవీందర్ పాల్గొన్నారు.

జన్మదినోత్సవాలు, పదవీ విరమణ శుభాకాంక్షల
ప్రకటనల కోసం సంప్రదించండి
8074124190



# మైకు దొరికితే అదుపుతప్పుతం

వివిధ రంగాల్లో ప్రముఖులుగా చెలామణి అవుతున్న వారు తమ నోటిని అదుపులో ఉంచుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉంది.వేదిక దొరికి మైకు అందితే హద్దు మీరి ప్రసంగాలు..సిగ్గుపడేలా పొగడ్తలు చేయడాలు మానుకోవాలి.హుందాగా విషయం మీద మాట్లాడితే ప్రజల్లో తమ హెూదాలు,పదవులకు గౌరవం నిలుస్తుంది.అది మరచి అనవసర ప్రసంగాలు చేస్తే జనం ఛీకొడతారు.తమ కులం వాడు వీరుడు..శూరుడు..అమెరికాకు ప్రెసిండెంట్ అవుతాడని అధిక ప్రసంగాలు చేసే నాయకులను చూశాం.ఆ ప్రసంగాలను అహెూ..ఒహెూ బ్రహ్మాండం అంటూ ఊదరగొట్టే భజన మీడియాలను చూశాం.



## » అనవసర ప్రసంగాలు..ఆకాశానికెత్తే పొగడ్తలు

ప్రముఖుల పేరుతో కొందరు చేస్తున్న అతి ప్రసంగాలు వివాదాలకు తావిస్తున్నాయి.వివిధ రకాల వేదికల మీద సినీ ప్రముఖులు,రాజకీయ నేతలు,ఇతర రాజ్యాంగ హెూదాల్లో ఉన్నవారు, వివిధరంగాల్లోని ప్రముఖులు విచక్షణత కోల్పోయి వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తున్నారు. వేదిక దొరికి మైకు అందితే రెచ్చిపోతు న్నారు.నవ్విపోదురుగాక మాకేంటి అనే తరహాలో పొగడ్తలతో ఆకాశానికె త్తుతారు..సందర్భం లేకుండా విమర్శలు చేస్తుంటారు. అనంతరం నలువైపుల నుంచి విమర్శలు రాగానే మాకు అలాంటి ఉద్దేశ్యం లేదు..నేను కావాలని అలా అనలేదు..నన్ను క్షమించండంటూ ఓ వీడియో తీసి చేతులు దులుపుకుంటున్నారు.

- ❍ సందర్భం లేని వ్యాఖ్యలు చేయడం.. ఆనక నాలుక కరుచుకోవడం
- ❍ ప్రముఖుల పేరుతో చెలామణిలో ఉన్న కొందరి చేష్టలు విమర్శలపాలు
- ❍ పిల్లల తిండిపై గరికపాటి సంచలన వ్యాఖ్యలు..
- ❍ సోషల్ మీడియాలో నెటిజన్ల ఫైర్
- ❍ నేడు గరికపాటి..రేపు ఇంకెవరో?
- ❍ అదుపులేని రోతలు..చేతలు

కె.ఆర్ ఉన్నమాట

తాజాగా ప్రముఖ ప్రవచనకర్త గరికపాటి నరసింహారావు ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకంపై చేసిన వివాదాస్పద వ్యాఖ్యలు ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో పెను దుమారాన్ని రేపుతున్నాయి. ఒక ప్రసంగం సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఉచితంగా భోజనం పెట్టడం, పుస్తకాలు, బట్టలు ఇవ్వడాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. ఈ క్రమంలో ఆయన పాఠశాలకు వచ్చే పిల్లలను "శోభనపు పెళ్ళికొడుకులతో" పోల్చడం తీవ్ర విమర్శలకు దారితీసింది. విద్యార్థులు చదువు కోసం కాకుండా కేవలం ఉచిత భోజనం కోసమే బడికి వస్తున్నారనే అర్థం వచ్చేలా ఆయన మాట్లాడటంపై నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ప్రముఖుల పేరుతో కొందరు చేస్తున్న అతి ప్రసంగాలు వివాదాలకు తావిస్తున్నాయి.వివిధ రకాల వేదికల మీద సినీ ప్రముఖులు,రాజకీయ నేతలు,ఇతర రాజ్యాంగ హెూదాల్లో ఉన్నవారు, వివిధరంగాల్లోని ప్రముఖులు విచక్షణత కోల్పోయి వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తున్నారు. వేదిక దొరికి మైకు అందితే రెచ్చిపోతున్నారు. నవ్విపోదురుగాక మాకేంటి అనే తరహాలో పొగడ్తలతో ఆకాశానికెత్తుతారు..సందర్భం లేకుండా విమర్శలు చేస్తుంటారు.అనంతరం నలువైపుల నుంచి విమర్శలు రాగానే మాకు అలాంటి ఉద్దేశ్యం లేదు..నేను కావాలని అలా అనలేదు..నన్ను క్షమించండంటూ ఓ వీడియో తీసి చేతులు దులుపుకుంటున్నారు.అమ్మాయి కన్పిస్తే ముద్దయినా పెట్టాలి..లేదంటే ఇంకేదో చేయాలని సినీ నటుడు బాలకృష్ణ బహిరంగంగా తప్పుడు వ్యాఖ్యలు చేసిన సంగతి తెల్సిందే. సాటి నటుడు ఆలీని అనరాని బూతుతో బహిరంగంగా సంభోదిస్తే అంతా ఇకిలించడం చూశాం.వేదికలు దొరికితే రెచ్చిపోయే నటుడు రాజేంద్ర ప్రసాద్ ఇటీవలే తమిళ రాజకీయ,సినీ ప్రముఖులు ఎంజీఆర్‌పై నోటి దురుసు చూపి ఆనక తప్పయిందంటూ వీడియో రిలీజ్ చేయడం తెల్సిందే.ఇక వారం రోజుల క్రితం దేశ అతున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు మాజీ చీఫ్ జస్టిస్‌గా పనిచేసిన జస్టిస్ ఎన్వీ రమణ తెలుగుదేశం పార్టీ కార్యక్రమంలో పాల్గొని అక్కడి నాయకుడికి ఏదో పదవి ఇవ్వాలని ఏపీ సీఎం చంద్రబాబుకు సలహాలివ్వడం వివాదాస్పదంగా మారింది.దేశ అత్యున్నత రాజ్యాంగ పదవిని అధిరోహించిన వారు పదవిలో ఉన్నప్పుడు..పదవీ విరమణ అనంతరం కూడా తాము చేపట్టిన పదవికి హెూదాని, గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత వారిపై ఉంటుంది.ఈ బాధ్యతను మరచిన జస్టిస్ రమణ పలు వేదికల మీద చేస్తున్న వ్యాఖ్యలు పూర్తిగా ఓ రాజకీయ పార్టీ కార్యకర్త చేస్తున్నట్లుగా ఉండటం పలు విమర్శలకు తావిస్తోంది. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రానికి చెందిన తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామ్యేల్ బ్రాహ్మణుల మీద చేసిన పనికిమాలిన వ్యాఖ్యలపై తీవ్ర విమర్శలు రాగానే ఆయన క్షమించండంటూ ఓ వీడియో రిలీజ్ చేసి చేతులు దులుపుకున్న విషయం తాజాగా కన్పించింది.అదేవిధంగా రాజకీయ నాయకుడుగా,సినీ నిర్మాతగా ఉన్న బండ్ల గణేష్ చేసే వ్యాఖ్యలు మితిమీరుతున్నాయి.పొగడ్తలకు హద్దే లేకుండాపోతున్నాయి.ఇలా చెప్పుకుంటూపోతే ఒకరా ఇద్దరా..ఎక్కడ చూసినా ఇదే తంతు.ఇక సినీ వేడుకల్లో తారలు చేస్తున్న ప్రసంగాలు చూస్తుంటే వారికే సిగ్గుగా ఉంటుంది కావచ్చు. పొగడ్తలతో ముంచెత్తడం..వెకిలి చేష్టలు చేయడం,విషపు కౌగిలింతలు,అభినందనలు ఒకటా..ఎన్నో వికారపు దృష్యాలు కన్పిస్తూనే ఉంటున్నాయి.దేహమంతా విషం నింపుకుని పెదవుల్లో అమృతాన్ని నింపుకుని తీయని పలుకులు పలికే సినీ తారల వేడుకలకు హాజరవుతున్న రాజకీయ ప్రముఖులు కూడా వారి దారిలోనే నడుస్తుండటం గమనార్హం. సందర్భం,సమయం అనేది చూడకుండా తాము ఉన్న హెూదాలను మరచి చేస్తున్న ప్రసంగాలు రోతపుట్టిస్తున్నాయి.ఇప్పుడు తాజాగా ప్రముఖ ప్రవచనకర్త గరికపాటి నరసింహారావు ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకంపై చేసిన వివాదాస్పద వ్యాఖ్యలు ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో పెను దుమారాన్ని రేపుతున్నాయి. ఒక ప్రసంగం సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఉచితంగా భోజనం పెట్టడం, పుస్తకాలు, బట్టలు ఇవ్వడాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. ఈ క్రమంలో ఆయన పాఠశాలకు వచ్చే పిల్లలను "శోభనపు పెళ్ళికొడుకులతో" పోల్చడం తీవ్ర విమర్శలకు దారితీసింది. విద్యార్థులు చదువు కోసం కాకుండా కేవలం ఉచిత భోజనం కోసమే బడికి వస్తున్నారనే అర్థం వచ్చేలా ఆయన మాట్లాడటంపై నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.విద్యార్థులు తమకు కావాల్సిన వస్తువులను స్వయంగా సమకూర్చుకుంటేనే వారికి చదువుపై శ్రద్ధ ఉంటుందని, ప్రభుత్వం ఇచ్చే కోడిగుడ్ల లెక్కలు చూసుకోవడానికే ఉపాధ్యాయుల సమయం సరిపోతోందని గరికపాటి చేసిన వ్యాఖ్యలు అగ్నికి ఆజ్యం పోశాయి. దీనిపై సామాజిక మాధ్యమాల్లో స్పందించిన నెటిజన్లు, గరికపాటికి పేదరికంపై కనీస అవగాహన లేదని మండిపడుతున్నారు. కనీసం ఒక పూట తిండి దొరుకుతుందనే ఆశతో బడికి వచ్చే నిరుపేద చిన్నారులను అంత అమానవీయంగా పోల్చడం ఒక పండితుడికి తగదని పలువురు అభిప్రాయ పడుతున్నారు. డ్రాపౌట్స్ తగ్గించడానికి, పోషకాహార లోపాన్ని నివారించడానికి ప్రభుత్వం చేపట్టిన ఇలాంటి మంచి పథకాన్ని కించపరచడం గరికపాటి అజ్ఞానానికి నిదర్శనమని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇలాంటి దౌర్భాగ్యపు వ్యాఖ్యలు,ప్రసంగాలు గరికపాటితో ఆగిపోతాయనుకోలేము.రేపో మాపో గరికపాటి కూడా తన వ్యాఖ్యలు ఆ ఉద్దేశ్యంతో అనలేదని ఓ వీడియో రిలీజ్ చేయడం చూడబోయేదే.అయితే ఈ దౌర్భాగ్యం గరికపాటితో నిలిచిపోతుందని అనుకోవడం అత్యాశే అవుతుంది.రేపొద్దున మరో ఘనాపాటి ఇంకో రకమైన వ్యాఖ్యలు చేయడం జరగబోయే పరిణామమే.వివిధ రంగాల్లో ప్రముఖులుగా చెలామణి అవుతున్న వారు తమ నోటిని అదుపులో ఉంచుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉంది.వేదిక దొరికి మైకు అందితే హద్దు మీరి ప్రసంగాలు..సిగ్గుపడేలా పొగడ్తలు చేయడాలు మానుకోవాలి.హుందాగా విషయం మీద మాట్లాడితే ప్రజల్లో తమ హెూదాలు,పదవులకు గౌరవం నిలుస్తుంది.అది మరచి అనవసర ప్రసంగాలు చేస్తే జనం ఛీకొడతారు.తమ కులం వాడు వీరుడు..శూరుడు..అమెరికాకు ప్రెసిండెంట్ అవుతాడని అధిక ప్రసంగాలు చేసే నాయకులను చూశాం.ఆ ప్రసంగాలను అహెూ..ఒహెూ బ్రహ్మాండం అంటూ ఊదరగొట్టే భజన మీడియాలను చూశాం.అదంతా గతం.తమ వాడు చేసే అధిక ప్రసంగాలను కప్పిపెట్టి పరాయివాడు చేసే కార్యక్రమాలపై విషయం కక్కే కుల మీడియాలకు కూడా కాలం చెల్లింది.గోతులను కప్పిపెడ్తామంటే కుదరదు. ఇప్పుడు చీమ చిటుక్కుమన్నా వెంటనే వివిధ సామాజిక మాధ్యమాల్లో నిజాలు క్షణాల్లో వెలుగు చూస్తూనే ఉన్నాయి.కావున కులాల పునాదులు,వారసత్వ పుట్టుకల్లో ప్రముఖులుగా వెలుగొందుతున్న వారు తమ చేతలను,రోతలను అదుపులో ఉంచుకోవాల్సిందే.లేదంటే ప్రజలు ఛీకొట్టడం ఖాయమే.ఇప్పుడు జరుగుతున్నదదే.

....................................

మానసాని కృష్ణారెడ్డి
9618616110, 8074124190

# మైనార్టీల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి

**-రాష్ట్ర కార్మిక, మైనింగ్, ఉపాధి కల్పన శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి-**

**జనోదయ : మందమర్రి మార్చి 21:**

మైనార్టీల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని మైనార్టీల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని రాష్ట్ర కార్మిక, మైనింగ్, ఉపాధి కల్పన శాఖ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి తెలిపారు. శనివారం ఈద్-ఉల్-ఫితర్ రంజాన్ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని నియోజకవర్గంలో నిర్వహించిన రంజాన్ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పలు ఈద్గాలను సందర్శించి, ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా మందమర్రి పట్టణం పాత బస్టాండ్ విద్య నగర్, సిఈఆర్ క్లబ్ సమీపంలోని ఈద్గాల వద్ద నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో ఆయన స్థానిక ముస్లీం మైనార్టీలతో కలిసి పాల్గొన్నారు. అనంతరం నియోజకవర్గంలోని పలు గ్రామంలో పర్యటించి, ముస్లిం మైనార్టీ నేతలను కలిసి, రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ, రంజాన్ వేడుకల్లో పాలు పంచుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ మాట్లాడుతూ, ముందుగా ముస్లిం సోదరులందరికీ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. గంగ జమున తాహెబ్ లాగా చెన్నూరు నియోజకవర్గంలో ముస్లిం సోదరులు పాటిస్తున్నారని తెలిపారు. ప్రేమ అనురాగాలు, మానవత్వంతో ప్రజలందరూ ఉన్నప్పుడే సమాజం సుభిక్షంగా ఉంటుందన్నారు. మందమర్రిలో 50 లక్షలతో షాదిఖానా, ఈద్గా వద్ద కంపౌండ్ వాల్ ఏర్పాటు చేసేందుకు త్వరలోనే పనులు ప్రారంభిస్తామని, సింగరేణి సంస్థతో మాట్లాడి ఈద్గా వద్ద కమాన్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో అన్ని మతాలకు తగిన గౌరవం లభిస్తుందని తెలిపారు. చెన్నూరు నియోజకవర్గంలో ప్రత్యేక నిధులు కేటాయించి, ఈద్గా, దర్గాలకు కావాల్సిన



మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్నారు. రంజాన్ పండుగ శాంతి, సౌభ్రాతృత్వానికి ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. ఈ పవిత్ర పండుగ అందరి జీవితాల్లో ఆనందం, ఐశ్వర్యం నింపాలని, సమాజంలో ఐక్యత మరింత బలపడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ముస్లిం మైనార్టీ ప్రజలు, పెద్దలు, మత గురువులు, మైనార్టీ నేతలు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేడు సిద్దిపేటకు సీఎం రాక

**నర్మెట్ట బహిరంగ సభలో రైతు భరోసా నిధులు విడుదల**



**జనోదయ : సిద్దిపేట ప్రతినిధి**

తెలంగాణ అన్నదాతలు ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్నా రైతు భరోసా డబ్బులు నేడు జమ కానున్నాయి, యాసంగి, సీజన్ ప్రారంభం నుంచి పెట్టుబడి సహాయం కోసం అన్నదాతలు ఎదురు చూస్తున్నారు. ఈ క్రమంలోనే ఈనెల 22 నుంచి రైతు భరోసా నిధులు విడుదల చేస్తామని ప్రభుత్వం ప్రకటించడంతో రైతులు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయ సాగు పెట్టుబడి కోసం రైతులు ఇబ్బంది పడకుండా ఉండాలని, నేడు రైతుల ఖాతాల్లో నగదు జమ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నిర్ణయించారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెట్ట వేదికగా నిర్వహించనున్న భారీ బహిరంగ సభలో సీఎం స్వయంగా బటన్ నొక్కి ఈ పథకాన్ని ప్రారంభించనున్నారు. ఈ నిధుల విడుదలపై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావుతో కలిసి ముఖ్యమంత్రి సుదీర్ఘంగా సమీక్షించారు. రాష్ట్ర ఖజానాపై భారం పడకుండా, అదే సమయంలో రైతులకు సకాలంలో సాయం అందేలా ప్రభుత్వం ఒక పక్కా ప్రణాళికను సిద్ధం చేసింది. ఇందులో భాగంగానే మొత్తం నిధులను ఒకేసారి కాకుండా మూడు విడతల్లో పంపిణీ చేయాలని నిర్ణయించారు. నేరుగా రైతుల బ్యాంక్ ఖాతాల్లోకే ఈ నగదు జమ కానుంది. తొలి విడతలో భాగంగా దాదాపు 70 లక్షల మంది రైతులకు లబ్ది చేకూరనుంది. ఒక ఎకరం వరకు భూమి ఉన్న చిన్న, సన్నకారు రైతుల ఖాతాల్లోకి ఈ నెల 22న రూ.3,590 కోట్లు చేరనున్నాయి. ఈ విడత పూర్తయిన సరిగ్గా 20 రోజుల తర్వాత రెండో విడత నిధులు విడుదల చేస్తారు. రెండో దశలో సుమారు రూ.2,650 కోట్లను పంపిణీ చేయాలని అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. దీనివల్ల ఎక్కువ భూమి ఉన్న రైతులకు కూడా ఆర్థిక తోడ్పాటు అందనుంది.ఇక ఏప్రిల్ నెలాఖరు నాటికి మూడో విడత నిధులను కూడా ఇచ్చేసి, ఈ సీజన్ రైతు భరోసా ప్రక్రియను ప్రభుత్వం పూర్తి చేయనుంది. మొత్తంగా మూడు విడతల్లో కలిపి సుమారు రూ.9,000 కోట్లు రైతుల చేతికి అందనున్నా యి. గతంలో నిధుల విడు దల ఆలస్యమవడంతో రైతులు పడ్డ ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని... ఈసారి ఎట్టి పరిస్థితుల్లో నూ ఏప్రిల్ లోపే పంపిణీ పూర్తి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ నిర్ణయంతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న లక్షలాది మంది రైతు కుటుంబాల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

# కరీంనగర్ టూటౌన్ ఎస్ఐ ఆత్మహత్య

**భార్య మృతిని తట్టుకోలేకే**

**ఐదు రోజుల వ్యవధిలోనే**

**భార్యాభర్తల బలవన్మరణం**

**అనాథలైన ఇద్దరు కుమారులు**

**సీతంపేట గ్రామంలో విషాదం**

**ఇల్లందకుంట, మార్చి 21 :**

భార్య మరణాన్ని తట్టుకోలేక కరీంనగర్ టూ టౌన్ ఎస్ఐ చంద్రశేఖర్ ఆత్మహత్య చేసుకున్నారు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. చంద్రశేఖర్‌ది జయ శంకర్‌భూపాలపల్లి. పదేండ్ల క్రితం కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట మండలం సీతంపేటకు చెందిన దివ్యను వివాహం చేసుకున్నాడు. వీరికి అశ్వధ, అభిమన్యు ఇద్దరు కుమారులు. ఐదు రోజుల క్రితం దివ్య ఆత్మహత్యకు పాల్పడింది. దివ్య మృతదేహాన్ని సీతంపేటకు తీసుకురాగా.. చంద్రశేఖర్ వేధింపులతోనే ఆమె ఆత్మహత్య చేసుకున్నదని గ్రామస్తులు ఆందోళన చేశారు. తన కూతురు కడుపునొప్పి భరించలేక ఆత్మహత్య చేసుకున్నదని దివ్య తండ్రి సమ్మయ్య పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఆందోళనకు తెరపడింది. భార్య అంత్యక్రియలు జరిగినప్పటి నుంచి ఎస్ఐ చంద్రశేఖర్ అత్తవారి ఇంట్లోనే ఉంటున్నాడు. శనివారం ఐదో రోజు కార్యక్రమంలో భాగంగా పక్షికి పెట్టి ఇంటికి తిరిగివచ్చాడు. అనంతరం గదిలోకి వెళ్లి భార్య చీరతో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. భార్య మృతి



తో తన కొడుకు తీవ్ర మనస్తాపం చెంది ఆత్మహత్య చేసుకున్నాడని చంద్రశేఖర్ తండ్రి మల్లయ్య ఫిర్యాదు చేసినట్టు ఏసీపీ మాధవి పేర్కొన్నారు. మృతదే హాన్ని జమ్మికుంట దవాఖానకు తర లించినట్టు తెలిపారు. భార్య అంత్య క్రియలు జరిగిన సీతంపేటకు చంద్ర శేఖర్ మృతదేహాన్ని తరలించి దహన సంస్కారాలు నిర్వహించారు. తల్లి దండ్రుల మృతితో పిల్లలు అనాథలయ్యారు.

## జీవనరెడ్డి రాజీనామాకు ముహూర్తం ఫిక్స్..

కాంగ్రెస్ పార్టీకి మాజీ మంత్రి జీవన రెడ్డి రాజీనామా ముహూర్తం దాదాపుగా ఖరారైనట్లు తెలుస్తోంది. ఈనెల 25వ తేదీన అనుచరులతో కలిసి జీవనరెడ్డి రాజీనామా చేయనున్నట్లు సమాచారం. ఈ క్రమంలోనే జిల్లా కేంద్రం లోని ఓ గార్డెన్‌లో జిల్లాకు చెందిన పలు నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలతో చర్చించినట్లు ప్రచారం ఉంది. మూకుమ్మడిగా పార్టీకి, పార్టీ పదవులకు రాజీనామాలు చేయనున్నట్లు తెలుస్తోంది. అనుచరులు, కార్యకర్తల తో మరోమారు చర్చించిన అనంతరం భవిష్యత్తు కార్యాచరణపై ప్రకటన చేసే అవకాశం ఉందని జీవనరెడ్డి వర్గాలు అంటున్నాయి. రాజీనామా కార్యక్రమం నిర్వహించడానికి ఇప్పటికే జగిత్యాలలో ఓ పంక్షన్ హాల్ బుక్ చేసినట్లు ప్రచారం జరుగుతోంది. దేవుడు శాసించాడు..మానవుడు అనుసరిస్తాడం టూ..కార్యకర్తలంతా రెడీగా ఉండాలని జీవనరెడ్డి సూచించారు. ఈ నేపథ్యంలో జీవన రెడ్డి పార్టీ రాజీనామాకు సిద్ధపడినట్టు తెలుస్తోంది. జీవన రెడ్డి నిర్ణయంపై జగిత్యాలలో ఉత్కంఠ నెలకొంది.

జర్నలిస్ట్స్ సంక్షేమ సంఘం
Red 914/2015
జర్నలిస్ట్ల సంక్షేమమే పరమావధిగా
జర్నలిస్ట్ల హక్కుల కోసం....
వాళ్ల ప్రగతి కోసం... పత్రికా స్వేచ్ఛ కోసం...
సభ్యత్వ నమోదు కోసం సంప్రదించండి సెల్ నెం॥ 9618616110

# 'చే'జారేలా..రంకెలు

## చేటుతెస్తున్న అతి విమర్శలు..నేనే మళ్ళీ సీఎం అంటూ అనవసర జోష్యాలు



## వలసవాదులకే పట్టం

### జెండా మోసినోళ్ళకి మొండి చేయి

- రగిలిపోతున్న నిఖార్సయిన కాంగ్రెస్ వాదులు
- కాంగ్రెస్‌లో పరిస్థితికి అద్దంపడుతోన్న జీవన్ రెడ్డి ఎపిసోడ్
- రేవంత్ రెడ్డిలో పెరిగినది విశ్వాసమా? అతి విశ్వాసమా?

ఇప్పుడు జగిత్యాల జీవన్ రెడ్డి ఎపిసోడే కాంగ్రెస్ పార్టీకి పెద్ద ఎదురుదెబ్బగా మారబోతోంది. జగిత్యాలలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు జీవన్ రెడ్డి ఎదుర్కొన్న పరిస్థితే చాలా నియోజకవర్గాల్లో ఉంది.మొదట నుంచి కాంగ్రెస్‌నే నమ్ముకున్న కార్యకర్తలు,నాయకులకు మొండిచేయి చూపిస్తూ వలసవాదులని అందలం ఎక్కిస్తుండటం పార్టీ కార్యకర్తలు, నేతలు జీర్ణించుకోలేపోతున్నారు.ఈ వ్యవస్థ ఇట్లా ఉంటే క్షేత్రస్థాయిలో పార్టీలో ఉన్న పరిస్థితులను గమనించకుండా వచ్చేది మేమే.. సీఎంని నేనే అని ప్రసంగాలు,సవాళ్లు చేస్తే ఉపయోగం ఏమీ ఉండదు.ప్రతిపక్ష పార్టీ బీఆర్ఎస్ సంగతి పక్కనపెడితే..స్వంత పార్టీ కాంగ్రెస్‌లోనే సీఎం రేవంత్ రెడ్డి విధానాలు,వలసవాదులకే పట్టం కట్టే వైఖరిని వ్యతిరేకిస్తున్నారు. అంతెందుకు స్వంత క్యాబినెట్‌లో సీఎం వైఖరిపై లోలోపల రగిలిపోతున్న మాట వాస్తవం కాదా? మరి ఇన్ని లుకలుకలు ఉంచుకుని వాటిని సరిచేసుకోవాల్సిందిపోయి ఇంకా ఎవరేమనుకున్నా నాకు అనవసరం..తొక్కుకుంటూ పోతా..నేనే సీఎం అంటే స్వంత పార్టీ నేతలే ఎసరుపెట్టే ప్రమాదం ఉంది.






కాంగ్రెస్ పార్టీలో కాకలు తీరిన రాజకీయనాయకులున్నా..చాలా తక్కువ సమయంలోనే తెలంగాణ సీఎంగా రేవంత్ రెడ్డి కాగలిగారు.ఇందులో రేవంత్ కృషికి మరికొంత అదృష్టం కూడా తోడయింది.పదేండ్ల కేసీఆర్ పాలనను మట్టికరిపించి కాంగ్రెస్ పార్టీకి తెలంగాణలో పూర్వ వైభవం తీసుకరావడంలో రేవంత్ రెడ్డి పాత్ర కాదనలేం.అయితే కేవలం ఒక్క రేవంత్‌తోనే కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిందని చెప్పడం విడ్డూరమే అవుతుంది.పదేండ్ల టీఆర్ఎస్ నియంతృత్వ పాలనకు తోడు కారు పార్టీకి చెందిన సిట్టింగు శాసనసభ్యులు పలువురు తీవ్రమైన ప్రజావ్యతిరేకత ఎదుర్కొంటున్నా తిరిగి మళ్లీ వారికే అవకాశం ఇవ్వడం కారు బోల్తాపడటానికి ముఖ్యకారణమైంది.పైగా ప్రజల్లో కేసీఆర్,కేటీఆర్ మమేకం కాకపోకుండా సామాన్య ప్రజలకు దూరం జరగడం కూడా వారి కొంపముంచిందనే చెప్పవచ్చు.ఇలా అనేక కారణాలకు తోడు..రేవంత్ రెడ్డి పార్టీకి కావల్సిన వనరులను సమకూర్చడంతోపాటు ఇతర అనేక ఎత్తులను వేయడంలో విజయవంతం కాగలిగారు.దీనికి తోడు కాంగ్రెస్ పార్టీలో స్వంత బలం మీద గెలిచే నాయకులు పలువురు ఉండటం ఆ పార్టీకి అధికారాన్ని తెచ్చిపెట్టింది.ఈ క్రమంలో ఒక్క రేవంత్‌రెడ్డికే క్రెడిట్ ఇవ్వడం సరికాకున్నా..ఎవరికీ దక్కని అదృష్టం ఆయనను సీఎం కుర్చీ మీద కూర్చుండబెట్టేలా చేసింది.ఇదంతా గతమే కావచ్చు.కానీ ప్రతిపక్ష నేతగా రేవంత్ రెడ్డి విజయవంతం అయ్యారనే వారు అధికసంఖ్యలో ఉంటారు.అప్పటి బీఆర్ఎస్ పాలకులకు తన నోటితోపాటు ఇతర ఎత్తులుజిత్తులతో రేవంత్ సరియైన సమాధానం చెప్పగలిగారు.ఇందులో ఎలాంటి సందేహం అక్కర్లేదు.అయితే ప్రతిపక్ష నాయకుడిగా సఫలీకృతమయిన రేవంత్ మరి సీఎంగా అందరి మన్ననలు అందుకుంటున్నారా? అనే ప్రశ్న సర్వత్రా వ్యక్తమవుతోంది.ఈ విషయంలో భిన్నవాదనలు ఉన్నా..సీఎం రేవంత్ రెడ్డి ఓ రాష్ట్ర ముఖ్యమంత్రిగా తన అనుభవరాహిత్యాన్ని అడుగడుగునా చూపిస్తున్నారనే విమర్శలు ఊపందు కున్నాయి.అనవసర వివాదాలు..అవసరం లేని విమర్శలు..సీఎం స్థాయి మరచి ప్రతిపక్షంపై దుమ్మెత్తిపోయడం ఇలా రేవంత్ పలు విమర్శలను ఎదుర్కొంటున్నారు.పాలనను గాడినపెట్టి ప్రజలకు ఇచ్చిన హామిలను నెరవేర్చడం విషయంలో తడబాటు ప్రదర్శించడంతో పాటు ప్రతిపక్షంపై స్థాయి తప్పిన విమర్శలు చేయడం ఆయన ప్రతిష్ఠకు అపప్రథ తెచ్చిపెడుతోంది.ఓ ముఖ్య మంత్రిగా ఉండి మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలకు అసెంబ్లీ సాక్షిగా సవాల్ చేయడం నిజంగా రేవంత్ రెడ్డి రాజకీయ తప్పిదమే. అదేవిధంగా కొన్ని సందర్భాల్లో రేవంత్ రెడ్డి ఉపయోగిస్తున్న భాష అభ్యంతరకరంగా ఉంటోంది. అసెంబ్లీ సమావేశాల్లో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ తొక్కుకుంటూ వచ్చా..మీకు దమ్ముంటే మళ్ళీ గెలవండి..మళ్ళీ గెలిచేది మేమే..సీఎం నేనే.. నెత్తురు ఉంటే రాజీనామా చేయ్ ఇలా అనేక రకాల సవాళ్లు విసరడం చూశాం. ఎప్పుడో జరగబోయే ఎన్నికల్లో మేమే గెలిచేది..నేనే సీఎం అనడం విడ్డూరంగా ఉంది. ప్రజలు ఇప్పుడు ఇచ్చిన అవకాశాన్ని ఏమేర ఉపయోగించుకుంటున్నాం అనే క్షేత్రస్థాయి నిజాన్ని మరచిన సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ప్రతిపక్ష పార్టీపైన పూనకం వచ్చినట్లు ఊగిపోవడం చూస్తే ఆయనలో ఇంకా ప్రతిపక్ష నేతగా ఉన్నప్పటి పోకడ పోలేదనేది నిరూపితం అవుతోంది. ఓ ముఖ్యమంత్రి నోటి నుంచి వెలువడే ప్రతిమాట ప్రజల నమ్మకాన్ని చూరగొనాలి.ప్రతి మాట ఆచీతూచి ఉండాలి.లేదంటే రేవంత్ ఇట్లనే మాట్లాడుతారు..ఆయన మాటలు అదిగో పులి..ఇదిగో తోక అనే రీతిలో ఉంటాయని జనాల్లో ఉండే ప్రమాదం ఉంది.ఇదంతా ఇలా ఉంటే ఇటీవల రేవంత్ రెడ్డి సినీ వర్గాలను దగ్గర చేసుకునే ఎత్తుగడ వేస్తున్నట్లుగా ఉంది. సినీ వర్గాల భజనలతో వచ్చే ఎన్నికల్లో గెలుపొందుతామనే నమ్మకం లేక ఇంకేదైనా కారణమో కానీ అవకాశం దొరికితే తారల వెలుగు జిలుగులకు హాజరవుతున్నారు.ఈ సందర్భంగా ఎక్కడ బెల్లం ఉంటుందో అక్కడ వాలే మాదిరిగా ఉండే కొందరు సినీ తారలు చేస్తున్న భజనలో సీఎం రేవంత్ తరించిపోతున్నారనే విమర్శలు ఉన్నాయి.పైగా ఇటీవల తన మాటతీరులోనే కాదు..తన హావభావాలు..బాడీ లాంగ్వేజ్‌లో కూడా ఘననీయంగా మార్పు కన్పిస్తోంది.వేదికల మీద చేసే ప్రసంగాలతోపాటు కూర్చునే సమయంలో కాలుమీద కాలు వేసుకునే విధానం చూస్తే రేవంత్‌లో ఆత్మవిశ్వాసం బాగా పెరిగిందనే విషయానికి సంకేతాలుగా ఉన్నట్లు అనుకోవచ్చు.లేదా అలా నేను ఉన్నా..నాకు తిరుగులేదని బయట ప్రపంచానికి చూపించే వ్యూహమైనా కావచ్చు.కోట్లాదిమంది అభిమానులను సంపాదించుకున్న సినీతారలే సీఎం రేవంత్ రెడ్డికి మోకరిల్లుతున్నారని చూశారా తెలంగాణ సీఎం ఎంత బలవంతుడో అనే సంకేతాన్ని బయట ప్రపంచానికి పంపిచే ఎత్తుగడలో రేవంత్ ఉన్నారనే వారు కూడా ఉన్నారు.ఏది ఏమైనప్పటికీ ఇటీవల జరిగిన స్థానిక గ్రామ పంచాయతీ ఎన్నికలు,మున్సిపల్ ఎన్నికల తర్వాత సీఎం రేవంత్‌లో పార్టీలో,ప్రజల్లో బలపడ్డాం అనే ధోరణి కన్పిస్తోంది.అయితే ఇన్నిరోజులు అధిష్టానం వద్ద తన పలుకుబడి తగ్గిపోయిందని జరిగిన ప్రచారానికి చెక్ పెట్టేవిధంగా తన మిత్రుడు వేం నరేందర్ రెడ్డికి రాజ్యసభ సీటు ఇప్పించుకోవడం విశేషం.అయితే బీసీలకు పదవులు,పార్టీని నమ్ముకున్న నేతలకే పదవులు అని ఇన్నాళ్ళూ ఊదరగొట్టే ప్రసంగాలు చేసిన కాంగ్రెస్ అధిష్టానం మాటలన్నీ వట్టివేనని తేలిపోయింది. వాస్తవానికి రాజ్యసభ సభ్యుడిగా వేం నరేందర్ రెడ్డి ఎంపిక వెనక తెరవెనక పార్టీ ఆర్థిక లావాదేవీలే కారణమనే గుసగుసలు విన్పిస్తున్నాయి. రానున్న ఇతర రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ దీటుగా ఎదుర్కోవాలంటే ఆర్థిక వనరులు ముఖ్యం.ఇప్పుడు దక్షిణాది రాష్ట్రాలైన కర్నాటక,తెలంగాణ మాత్రమే కాంగ్రెస్ పార్టీకి ఆశాదీపంగా ఉన్నాయి.ఇక్కడ నుంచే మొత్తం పార్టీ నడవడానికి ఆర్థిక వనరులకు దారి ఉందనేది కాదనలేని సత్యం.ఇదే విషయంలో వేం నరేందర్ రెడ్డికి పదవి దక్కిందనే వ్యూహం కూడా ఉంది.పార్టీకి కావాల్సిన ఆర్థిక వనరులను సమకూర్చడంలో వేం నరేందర్ రెడ్డి ఉపయుక్తంగా ఉంటారనే కారణంగానే బీసీ వాదాలు,నిఖార్సయిన కాంగ్రెస్ వాదులు అనే సిద్ధాంతాలను పక్కనపెట్టి వేం నరేందర్ వైపు మొగ్గు చూపారనే ప్రచారంలో ఎంతో కొంత నిజం లేకపోలేదు.అయితే ఇప్పటికే వలసవాదులకే అవకాశాలు అనే ప్రచారం కాంగ్రెస్ పార్టీలో జోరందుకున్న విషయం తెల్సిందే.తాజాగా రాజ్యసభ స్థానానికి వేం నరేందర్ రెడ్డిని ఎంపిక చేయడం ఎందుకు? ఆయన పార్టీ కోసం చేసిన త్యాగం ఏంటి? ఎన్ని సంవత్సరాల క్రితం ఆయన పార్టీలో చేరిండు? సీఎం రేవంత్ రెడ్డికి మిత్రుడు..ఆయన ఓటుకు నోటు కేసులో సహ నిందితుడుగా ఉంటే ఏకంగా రాజ్యసభ స్థానం ఇవ్వడం ఏంటి? ఇప్పటికే ఆయన షాడో సీఎంలా ఉన్నారు? ఆయనకు మరో పదవి ఇవ్వడం ఎందుకు? ఆ పదవిని ఇంకో సీనియర్ నాయకుడికి, బలహీనవర్గాల వారికకేటాయిస్తే పార్టీకి మంచి మైలేజీ వచ్చేది కదా? ఇలా అనేక రకాల ప్రశ్నలు ఆ పార్టీ నేతల నుంచే వస్తున్నాయి.ఇప్పటికే పక్క రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రభావం రేవంత్ పైన ఉన్నదనే విమర్శలకు సరియైన సమాధానం లేదు.పైగా తెలంగాణలో మళ్లీ తెలుగుదేశాన్ని బలోపేతం చేస్తామని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ప్రకటనలు గుప్పిస్తున్నారు.ఈ ప్రకటనలకు సరియైన సమాధానం రేవంత్ వర్గం నుంచి రాలేదు.తెలంగాణలో తెలుగుదేశం మళ్లీ పురుడు పోసుకోవడానికి రేవంత్ రెడ్డే సాకారం అందిస్తున్నారని తెలంగాణవాదులు మండిపడుతున్నారు.కాంగ్రెస్‌కు బద్ధశత్రువు బీజేపీ..అలాంటి బీజేపీ కూటమిలో ఉన్న తెలుగుదేశం పార్టీకి తెలంగాణలో బలపడటానికి రేవంత్ సాకారం అందిస్తున్నారనే ప్రచారం జోరందుకుంది.ఈ విషయాన్ని ప్రజలు,కాంగ్రెస్ కార్యకర్తలు,నేతలు నమ్ముతున్నారు. అందుకే నిజమైన కాంగ్రెస్ వాదుల్లో అసమ్మతి మొదలయింది. మొదటి నుంచి పార్టీనే నమ్ముకున్నవారికి మొండిచేయే ఎదురవుతోందనే భావన మెజార్టీ పార్టీ కార్యకర్తలు,నేతల్లో ఉంది..వీటన్నింటికి తోడు హైదరాబాద్‌లో రియల్‌ఎస్టేట్ వ్యాపారం చేసే ఏపీకి చెందిన ఓ వర్గం వారు రేవంత్‌ని ఆకాశానికెత్తుతూ తమ పబ్బంగడు పుకుంటున్నారని అంటున్నారు.ఈ వ్యవహారానికి ఏపీ సీఎం చంద్రబాబు నాయడు అనుకూల మీడియా తెలంగాణలో రేవంత్ పాలనని ఆకాశానికెత్తుతూ క్షేత్రస్థాయి పరిస్థితులను కానరాకుండా చేస్తున్నారని అంటున్నారు. ఇలా చెప్పుకుంటూపోతే అనేక తప్పటడుగులు..అనవసర విమర్శలు.. విశ్వసనీయత లేని జోష్యాలు వెరసి రేవంత్‌పై ప్రజల్లో ఉన్న భ్రమలు తొలగేలా చేస్తున్నాయని అంటున్నారు. ఇదంతా రేవంత్ ప్రభకు మసకబారే చ్యలైతే నష్టమేమీ లేదు..కానీ రేవంత్ తీరు మొత్తం కాంగ్రెస్ పార్టీపైనే పడితే ఇక హస్తవ్యస్తమే అవుతుంది. బయటకి రేవంత్ వచ్చే ఎన్నికల్లో గెలిచేది మేమే..మళ్ళీ నేనే సీఎం అని ఎన్ని సవాళ్లు వేసినా జరుగుతున్నది వేరుగా ఉంది.స్వంత పార్టీ నేతలే అసమ్మతిలో ఉన్నారు.అవసరం లేకున్నా ఇతర పార్టీ నుంచి ఎమ్మెల్యేలకు చేయి ఇచ్చి ఇప్పుడు పార్టీనే నమ్ముకున్నవారిని అగచాట్లకు గురిచేయడం పూర్తిగా రాజకీయ తప్పిదమే.ఉదాహరణకు ఇప్పుడు జగిత్యాలలో సీనియర్ నేత జీవన్ రెడ్డి ఎపిసోడే కాంగ్రెస్ పార్టీకి పెద్ద ఎదురుదెబ్బగా మారబోతోంది.జగిత్యాలలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు జీవన్ రెడ్డి ఎదుర్కొన్న పరిస్థితే చాలా నియోజకవర్గాల్లో ఉంది.మొదట నుంచి కాంగ్రెస్‌నే నమ్ముకున్న కార్యకర్తలు,నాయకులకు మొండిచేయి చూపిస్తూ వలసవాదులని అందలం ఎక్కిస్తుండటం పార్టీ కార్యకర్తలు,నేతలు జీర్ణించుకోలేపోతున్నారు.ఈ వ్యవస్థ ఇట్లా ఉంటే క్షేత్రస్థాయిలో పార్టీలో ఉన్న పరిస్థితులను గమనించకుండా వచ్చేది మేమే..సీఎంని నేనే అని ప్రసంగాలు,సవాళ్లు చేస్తే ఉపయోగం ఏమీ ఉండదు.ప్రతిపక్ష పార్టీ బీఆర్ఎస్ సంగతి పక్కనపెడితే..స్వంత పార్టీ కాంగ్రెస్‌లోనే సీఎం రేవంత్ రెడ్డి విధానాలు,వలసవాదులకే పట్టం కట్టే వైఖరిని వ్యతిరేకిస్తున్నారు.అంతెందుకు స్వంత క్యాబినెట్‌లో సీఎం వైఖరిపై లోలోపల రగిలిపోతున్న మాట వాస్తవం కాదా? మరి ఇన్ని లుకలుకలు ఉంచుకుని వాటిని సరిచేసుకోవాల్సిందిపోయి ఇంకా ఎవరేమనుకున్నా నాకు అనవసరం.. తొక్కుకుంటూ పోతా..నేనే సీఎం అంటే స్వంత పార్టీ నేతలే ఎసరుపెట్టే ప్రమాదం ఉంది.అసలైన కాంగ్రెస్ కార్యకర్తలే బొందపెట్టే పరిణామం ముందుంది. తస్మాత్ జాగ్రత్త..పార్టీ అధిష్టానం కూడా చేతులెత్తేసినట్లే ఉంది.వారికి కావాల్సింది మిగతా రాష్ట్రాల్లో పార్టీని బతికించుకోవడానికి కావాల్సిన ఆర్థిక చమురు కావాలి.అది కర్నాటక,తెలంగాణ నుంచి అందే పరిస్థితి ఉంటే ఏ విధానానికైనా జై కొట్టక తప్పదు.ఇప్పుడు తెలంగాణలో అదే జరుగుతోందనే ప్రచారం ఊపందుకున్నది.నిజంగా ఈ ప్రచారం కాంగ్రెస్‌కి డ్యామేజ్ చేసేదే.మరోవైపు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చెప్పే సిద్ధాంతాలు,నీతులు కేవలం మాటల వరకే పరిమితం అవతున్నాయనిపిస్తోంది.ఎందుకంటే కష్టపడే కార్యకర్తలు, మొదటి నుంచి నమ్ముకున్న నిజమైన కాంగ్రెస్ నేతలకు మొండి చేయి చూపిస్తున్న విధానం చూస్తే అదే కదా అర్థం

......................

మానసాని కృష్ణారెడ్డి
9618616110